క్లుప్తంగా

నగర సంకీర్తన



మండవల్లి: మండవల్లి షిర్డీసాయిబాబా భక్త సమాజం ధనుర్మాసం, పురస్కరించుకుని వైభవంగా నగర సంకీర్తన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. కొర్లపాడులో శనివారం నగర సంకీర్తన నిర్వహించారు. ఉదయం 5 గంటల నుంచి సాయినామ సంకీర్తనలతో గ్రామం హోరెత్తింది. బాబా విగ్రహానికి పూజలు నిర్వహించారు.

రెండు మట్టిలోడు టిప్పర్ల సీజ్

పామర్రు: అక్రమంగా మట్టిని తరలిస్తున్న రెండు మట్టిలోడు టిప్పర్లను అదుపులోకి తీసుకున్నట్లు పామర్రు తహసీల్దార్ వీవీ భరత్‌రెడ్డి తెలిపారు. మండల పరిధిలో నిర్మాణంలో ఉన్న పామర్రు–దిగమర్రు జాతీయ రహదారి పనుల్లో వచ్చిన మట్టిని శనివారం కొండిపర్రు, పెదమద్దాలి గ్రామాలకు అక్రమంగా తరలిస్తున్నారు. ఈ సమాచారం అందుకున్న రెవెన్యూ అధికారులు మట్టి లోడ్‌తో ఉన్న టిప్పర్లను అదుపులోకి తీసుకుని వాటిని స్థానిక పోలీస్ స్టేషన్‌కు తరలించారు. టిప్పర్లను మైనింగ్ శాఖకు అప్పగిస్తామని తహసీల్దార్ తెలిపారు.

పూరిల్లు దగ్ధం



గుడివాడ టౌన్: విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా పూరిల్లు దగ్ధమైన సంఘటన శనివారం స్థానిక గుడ్‌మెన్‌పేటలో చోటుచేసుకుంది. డీకాల జానకి కూలి పనిచేస్తూ జీవిస్తుంది. మధ్యాహ్న సమయంలో ఇంటి నుంచి ఒక్కసారిగా పొగలు రావడంతో స్థానికులు ఫైర్ స్టేషన్‌కు సమాచారం ఇచ్చారు. ఫైర్ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. పూరిల్లు కావడంతో అప్పటికే ఇంటిలోని వస్తువులు పూర్తిగా దగ్ధమయ్యాయి. ప్రమాద సమయంలో జానకి కూలి పనికి వెళ్లగా ఇద్దరు కుమార్తెలు పట్టణంలో టైలరింగ్ మెటీరియల్ కోసం వెళ్లారు. ఇద్దరు పిల్లలు స్కూలుకు వెళ్లారు. దీంతో పెద్ద ప్రమాదం తప్పింది. అందరూ కట్టుబట్టలతో మిగిలారు. సుమారు రూ.లక్షా 50 వేలు పైబడి ఆస్తినష్టం జరిగినట్లు తెలిపారు. సంఘటనపై స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదవాలి

కైకలూరు: విద్యార్థులు ముందుగానే లక్ష్యాన్ని నిర్దేశించుకుని చదివితే పరీక్షల్లో విజయం సాధించవచ్చని ప్రొఫెసర్ సూదాబత్తుల విజయ్‌కుమార్ చెప్పారు. మానవతా స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భుజబలపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల 10వ తరగతి విద్యార్థులకు పరీక్షలపై ముందస్తు జాగ్రత్తలను వివరించారు. మానవతా సంస్థ కైకలూరు అధ్యక్షుడు కొండ్రెడ్డి సత్యనారాయణ, డైరెక్టర్ ముదునూరి సుబ్బరాజు (అయ్యప్ప రవి), కార్యదర్శి తలారి వేణుగోపాలకృష్ణ, కోశాధికారి గుర్రం శ్యాం కుమార్, ఉపాధ్యక్షురాలు బొమ్మన బోయిన విజయలక్ష్మి పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



ముదినేపల్లి రూరల్: అర్హులైన ప్రతి ఒక్కరికీ రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే శనివారం ఇళ్ల పట్టాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇప్పటివరకు 16 వేల మందికి ఇళ్ల పట్టాలు పంపిణీ చేశామన్నారు. తహసీల్దార్ కే శ్రీనివాస్, ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, సర్పంచ్ నిమ్మగడ్డ కై కమ్మ, ఎంపీటీసీల సభ్యులు మరీదు నాగయ్య, జంపాన కోటయ్య, సొసైటీ అధ్యక్షుడు సోమా సత్యనారాయణ పాల్గొన్నారు.

అనివేటి మండపం అద్భుత నిర్మాణం..

కైకలూరు: రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన కొల్లేటికోట పెద్దింట్లమ్మ దేవస్థానం వద్ద దాతల సాయంతో నిర్మిస్తున్న అతిపెద్ద అనివేటి మండపం అద్భుతమని, ఈ నిర్మాణం చరిత్రలో నిలిచిపోతుందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. మండప నిర్మాణ పనులను ఆయన శనివారం పరిశీలించారు. అనివేటి మండపం చుట్టూ దేవతా విగ్రహాలను అందరినీ ఆకట్టుకుంటాయన్నారు. శిల్పుల పనితీరును ఆయన పరిశీలించారు. పనులు వేగంగా పూర్తి చేయాలని కోరారు. నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యే కుమారుడు వీర శ్యామ్ ఫణి కుమార్, పెంచికలమర్రు సర్పంచ్ జయమంగళ కాసులు, పందిరిపల్లిగూడెం ఉప సర్పంచ్ మేడిశెట్టి మహేష్, కొల్లేరు పెద్దలు బలే సముద్రుడు, ఊడిమూడి సుబ్బరాజు, బలే నాగరాజు, బందారు గణేష్, తాడి పెద్దిరాజులు, కూరాకుల పవన్, బొర్రా అంజనీకుమారి పాల్గొన్నారు.

రసవత్తరంగా 'ఆడుదాం ఆంధ్రా'



నందివాడలో బ్యాటింగ్ చేస్తున్న ఎంపీడీవో



చౌటపల్లి జెడ్పీహెచ్‌ఎస్‌లో కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు



జమీదగ్గుమిల్లిలో వాలీబాల్ కోర్టు ప్రారంభిస్తున్న ఎంపీపీ అశోక్‌కుమార్ తదితరులు

పండగ వాతావరణంలో కొనసాగుతున్న క్రీడా పోటీలు

గుడివాడరూరల్: మండలంలో క్రికెట్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, క్రికెట్ పోటీలు రసవత్తరంగా సాగుతున్నాయి. మోటూరు, చౌటపల్లి, మల్లాయపాలెం సచివాలయాల పరిధిల్లోని జెడ్పీ పాఠశాలల క్రీడా ప్రాంగణాల్లో జరుగుతున్న క్రీడా పోటీల్లో విద్యార్థులు, యువత, మహిళలు ఉత్సాహంగా పాల్గొంటున్నారు. ఎంపీపీ గద్దే పుష్పరాణి, మండల పార్టీ అధ్యక్షుడు మట్టా జాన్‌విక్టర్‌లు అధికారులతో కలసి క్రీడా పోటీలను సందర్శించారు. వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామాల్లో ఆటలను ప్రోత్సహించేందుకు ఆడుదాం ఆంధ్రా పేరుతో పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. ఎంపీడీవో అనగాని వెంకటరమణ, వైస్ ఎంపీపీ భట్టు నాగమల్లేశ్వరి, చౌటపల్లి సర్పంచ్ వెలగలేటి రమ్య, మోటూరు ఎంపీటీసీ సభ్యురాలు గొర్రె వరలక్ష్మి, వైఎస్సార్ సీపీ నాయకులు సూరపనేని కళ్యాణ్, అట్లూరి గాంధీ, గద్దే వెంకటరామాంజనేయులు (రాము), కొరగంటి పండు, పంచాయతీ కార్యదర్శులు జనార్ధనరావు, పూర్ణచంద్రరావు, సచివాలయ ఉద్యోగులు, వలంటీర్లు, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

మండవల్లి: మండలంలోని గ్రామాల్లో ఆడుదాం ఆంధ్రా క్రీడలు క్రీడాకారుల్లో స్ఫూర్తి నింపుతున్నాయి. కానుకొల్లులో షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు, భైరవపట్నంలో క్రికెట్ పోటీలు శనివారం ఆహ్లాదభరితంగా సాగాయి. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ బాబ్జీ, తహసీల్దార్ కె.రాజ్‌కుమార్ మాట్లాడుతూ యువతలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ప్రభుత్వం 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమాన్ని ప్రవేశపెట్టినట్లు పేర్కొన్నారు.

జమీదగ్గుమిల్లి(పామర్రు): మండలంలోని జమీదగ్గుమిల్లి జెడ్పీ హైస్కూల్‌లో రాపర్ల సచివారం పరిధిలో 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత యువకుల్లో అంతర్గతంగా దాగిఉన్న ప్రతిభను వెలికి తీసి ఉన్నతంగా ఎదిగేందుకు ప్రభుత్వం మంచి అవకాశాన్ని కల్పించిందని, దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. వైస్ ఎంపీపీలు ఆరేపల్లి శ్రీనివాసరావు, ఆరుమళ్ల రమాదేవి, కో ఆప్షన్ సభ్యుడు ఎండీ హస్మతుల్లా, గ్రామ సర్పంచ్ కె.చంద్రశేఖర్‌రావు, పోలవరం సర్పంచ్ ఎం.శ్రీలక్ష్మి, నాయకులు రాంబాబు, శీతాల రమణ, తుంగల అంజియ్య, హైస్కూల్ హెచ్‌ఎం టీఎస్ హను ప్రసాద్, పీడీ రాము స్థానికులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం 'ఆడుదాం ఆంధ్రా' ఆటల పోటీలను నిర్వహించారు. ఎంపీడీఓ వీఎస్ నాగేశ్వరరావు క్రీడలను క్రికెట్ ఆడి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందివాడకు చెందిన 2, తమిరిశకు చెందిన 6, మొత్తం 8 టీమ్‌లు ఈ పోటీలో పాల్గొన్నాయని తెలిపారు.

మట్టిలో మాణిక్యాల కోసమే..

పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్



వానపాములలో షటిల్ ఆడుతున్న ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్

వానపాముల(పెదపారుపూడి): గ్రామీణ ప్రాంతాల్లో మట్టిలో మాణిక్యాలను వెలికి తీసేందుకు 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందని ఎమ్మెల్యే కై లే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని వానపాముల హైస్కూల్‌లో 'ఆడుదాం ఆంధ్రా' కార్యక్రమంలో షటిల్ టోర్నమెంట్ పోటీలను శనివారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల వలన యువతీ, యువకుల్లో మానసిక ఉల్లాసం పెరుగుతుందన్నారు. గత ప్రభుత్వం చేసిన పనులు, ప్రస్తుతం ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి ప్రజలు మంచి ఆలోచన చేయాలన్నారు. మరోసారి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. సీఎం జగన్ చెప్పినట్టుగానే జనవరి నెల నుంచి అవ్వాతాతలకు రూ.3 వేల వంతున పింఛన్ ఇవ్వటం చాలాసంతోషంగా ఉందన్నారు. అనంతరం 'ఆడుదాం ఆంధ్రా' కిట్లను అందజేశారు. తొలుత ఎమ్మెల్యే కొంతసేపు పార్టీ నాయకులతో కలిసి షటిల్ ఆడారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, తహసీల్దార్ వి.నాగభూషణం, ఎంపీడీవో టీ సీతామహాలక్ష్మి, యలమర్రు పీఏసీఎస్ అధ్యక్షుడు పల్లా అరవింద్, మూల్పూరి నరేంద్ర, సర్పంచ్‌లు పాతూరి రమేష్, పుణకొల్లు శివరామప్రసాద్, సచివాలయాల మండల కన్వీనర్ జాజుల చిన్నారి, మండల కన్వీనర్ గోళ్ల సోమేశ్వరరావు, వైఎస్సార్ సీపీ నాయకులు ఎలిసి డేవిడ్‌రాజు, తుమ్మల కోటేశ్వరరావు, పడాలి రామారావు, మెండెం ఏలియా, దొండపాటి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ



ముదినేపల్లి జెడ్పీహైస్కూల్‌లో విద్యార్థులకు ట్యాబ్‌లు అందజేస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

ముదినేపల్లి రూరల్: డిజిటల్ విద్యతో విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించేందుకు ముఖ్యమంత్రి జగనన్న కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) అన్నారు. స్థానిక జెడ్పీహైస్కూల్ విద్యార్థులకు శనివారం ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులు ఉన్నత స్థానాలకు చేరుకునే విధంగా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించేందుకు ప్రాథమిక స్థాయి నుంచి ఆంగ్ల మాధ్యమంలో విద్యాబోధన చేపట్టినట్లు తెలిపారు. డిజిటల్ విద్యాబోధనలో భాగంగా విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ట్యాబ్‌లను సద్వినియోగం చేసుకొని విద్యలో రాణించాలని సూచించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, జెడ్పీటీసీ సభ్యురాలు ఈడే వెంకటేశ్వరమ్మ, హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గంటా సంధ్య, సర్పంచ్ నిమ్మగడ్డ కైకమ్మ, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, ఎంపీటీసీల సభ్యులు మరీదు నాగయ్య, జంపాన కోటయ్య, మండల కోఆప్షన్ సభ్యుడు షేక్ అల్లాభక్షు, వైఎస్సార్ సీపీ నాయకులు మోట్రు ఏసుబాబు, నిమ్మగడ్డ భిక్షాలు, కోమటి విష్ణువర్ధన్, శీలం రామకృష్ణ, సోమా సత్యనారాయణ, బొర్రా శేషుబాబు, ఈడే వెంకటేశ్వరరావు, గంటా కోటేశ్వరరావు, జాస్తి చంటి పాల్గొన్నారు.

ప్రశాంత వాతావరణంలో వేడుకలు నిర్వహించాలి

గుడివాడ డీఎస్పీ శ్రీకాంత్



గుడివాడరూరల్: గుడివాడ సబ్ డివిజన్‌లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని గుడివాడ డీఎస్పీ పి.శ్రీకాంత్ పేర్కొన్నారు. స్థానిక కార్యాలయంలో శనివారం ఆయన మాట్లాడారు. నూతన సంవత్సర వేడుకలు సంతోషంగా నిర్వహించుకోవాలని, వేడుకల పేరిట ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే సహించేది లేదని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్ల వద్ద లేదా, పోలీసులు అనుమతించిన చోట్ల నూతన సంవత్సర వేడుకలను నిర్వహించుకోవాలని సూచించారు. మద్యం తాగి రోడ్లపై ఇష్టం వచ్చినట్లు వాహనాలు నడిపితే సహించేది లేదన్నారు. జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు ఈనెల 31వ తేదీ ఆదివారం అర్ధరాత్రి పోలీసు అధికారులు, పోలీస్ సిబ్బంది అందరూ పూర్తిస్థాయిలో విధుల్లో ఉంటూ అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాట్లు చేశామన్నారు. ఆర్భాటాలకు పోయి అర్ధరాత్రి రోడ్లపైకి వచ్చి ఇబ్బందులు కలిగిస్తే ఉపేక్షించేది లేదన్నారు. చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని డీఎస్పీ హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. గుడివాడ సబ్ డివిజన్ పరిధిలోని ప్రజలందరికీ ముందస్తుగా డీఎస్పీ శ్రీకాంత్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ఆరోగ్యానికి వ్యాయామం అవసరం



త్రెడ్ మిల్‌ను ప్రారంభిస్తున్న తహసీల్దార్ ఆంజనేయులు

గుడివాడ టౌన్: ఆరోగ్యానికి వ్యాయామం ఎంతో అవసరమని తహసీల్దార్, ఎన్టీఆర్ స్టేడియం కోశాధికారి కె.ఆంజనేయులు అన్నారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ ఇన్‌డోర్ స్టేడియం జిమ్‌లో రూ.2 లక్షల ఖర్చు చేసి ఏర్పాటు చేసిన త్రెడ్‌మిల్‌ను (పరుగు తీసే యంత్రం) ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ స్టేడియం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున క్రీడాకారులను తయారు చేయడంతో పాటు ప్రజల ఆరోగ్యం కొరకు ఈ విధమైన సౌకర్యాలు కల్పించడం అభినందనీయం అన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ లంకదాసరి ప్రసాదరావు, జీవితకాల సభ్యుడు వీఎల్‌కే వరప్రసాద్, ప్రముఖ ఆడిటర్ ఎంఆర్ ప్రసాద్, జిమ్ కోచ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ పాలన మళ్లీ కావాలి

గుడివాడ 25వ వార్డులో 'జగనన్నేఎందుకు కావాలి' కార్యక్రమం



బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు

గుడివాడ టౌన్: స్థానిక 25వ వార్డులో 'జగనన్నేఎందుకు కావాలి' కార్యక్రమం శనివారం నిర్వహించారు. తొలుత కార్యక్రమ బ్రోచర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 25వ వార్డు సచివాలయ పరిధిలోని 4,726 మంది లబ్ధిదారులకు ప్రత్యక్షంగా రూ.12 కోట్ల 10 లక్షల 34 వేల 198, 1,593 మంది లబ్ధిదారులకు పరోక్షంగా రూ.5 కోట్ల 37 లక్షల 87 వేల 437, మొత్తం రూ.17 కోట్ల 48 లక్షల 21 వేల 635 లబ్ధి చేకూర్చామన్నారు. అందుకే జగనన్న పాలన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరోసారి అవసరమని కోరుకుంటున్నారని వక్తలు అన్నారు. వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ మలిరెడ్డి రవి, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ మాదాసు వెంకట లక్ష్మీకుమారి, నాయకులు పాలేటి చంటి, అడపా పండు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు నీలాకాంత్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎస్‌కే బాజీ, ఆర్‌కే యూత్ కన్వీనర్ రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

పాస్టర్ల కృతజ్ఞత ర్యాలీ



కై కలూరు: నియోజకవర్గ పాస్టర్ల యూనియన్ ఆధ్వర్యంలో కైకలూరులో కృతజ్ఞత ర్యాలీ శనివారం నిర్వహించారు. జాన్‌పేట చర్చి నుంచి కై కలూరు వ్యవసాయ మార్కెట్ వరకు పాస్టర్లు పలు కూడళ్లలో ప్రార్థనలు చేశారు. ఇటీవల క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించిన నేపథ్యంలో కృతజ్ఞత ర్యాలీ ఏర్పాటు చేసినట్లు పాస్టర్లు చెప్పారు. ర్యాలీని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కై కలూరు సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ కమిటీ సెక్రటరీ గోట్రూ పాట్రిక్ పాల్, క్రైస్తవ పెద్దలు అబ్రహం, రాబర్ట్, యోహాను, ఆనంద్, వార్డు సభ్యుడు గాలిబ్‌బాబు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ



పుస్తకాలు పంపిణీ చేస్తున్న అసోసియేషన్ సభ్యులు

గుడివాడ టౌన్: జైభీమ్ ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ కృష్ణా జిల్లా గుడివాడ శాఖ ఆధ్వర్యంలో శనివారం 10వ తరగతి చదువుతున్న ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ స్థానిక ఎన్జీవోస్ హోమ్‌లో ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీల అభ్యున్నతికి వెల్ఫేర్ అసోసియేషన్ చేస్తున్న కృషిలో భాగంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో ఈ స్టడీ మెటీరియల్ రూపొందించి, పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. అసోసియేషన్ సభ్యుడు, విశ్రాంత వ్యాయమ ఉపాధ్యాయుడు బండి గోవర్ధనరావు సౌజన్యంతో ఈ స్టడీ మెటీరియల్ పంపిణీ చేశామన్నారు. తద్వారా ఉత్తీర్ణత శాతం పెరిగి విద్యార్థులకు మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కాకొల్లు భస్కాకరరావు, అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.కృష్ణారావు, కోశాధికారి యూ.రారాజు, ఎస్‌ఎన్ మల్లికార్జునరావు, దారం కరుణాకర్ పాల్గొన్నారు.

అక్షింతలకు ప్రత్యేక పూజలు



గుడివాడ టౌన్: అయోధ్యలో రామమందిరం ప్రతిష్ఠను పురస్కరించుకుని అయోధ్య నుంచి పట్టణానికి చేరుకున్న శ్రీరాముని అక్షింతల అభియాన్ కార్యక్రమం శనివారం జరిగింది. స్థానిక గీతా మందిరంలో అక్షింతలకు ప్రత్యేక పూజ నిర్వహించారు. అక్షింతలను భక్తులు పట్టణ వీధుల్లో నగర సంకీర్తన (ఊరేగింపు) చేశారు.నిర్వాహకులు మాట్లాడుతూ జనవరి 1వ తేదీ నుంచి 15వ తేదీ వరకు పట్టణంలోని ప్రతి హైందవ కుటుంబానికి అక్షింతలు పంపుతామన్నారు. బీజేపీ నేతలు పాల్గొన్నారు.

ప్రాకార మండపం పనుల వేగం పెంచండి



ప్రాకార మండపం నిర్మాణ పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కలిదిండి: పాతాళ భోగేశ్వర స్వామి ఆలయ ప్రాకార మండపం నిర్మాణ పనులు మరింత వేగవంతం చేయాలని ఆలయ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్) సూచించారు. ప్రాకార మండప నిర్మాణ కమిటీ, ఆర్థిక ప్రోత్సాహక కమిటీ ఆలయ ధర్మకర్త మండలి సభ్యులతో శనివారం ఎమ్మెల్యే డీఎన్నార్ సమావేశం నిర్వహించారు. ముందుగా స్వామిని దర్శించి ప్రత్యేక పూజలు చేశారు. నాయకులతో కలిసి ప్రాకార మండపం నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో శింగనపల్లి శ్రీనివాసరావు, ఎంపీపీ చందన ఉమామహేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ కొల్లాటి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ కూసంపూడి కనక దుర్గారాణి, కైకలూరు సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, పీఏసీఎస్ అధ్యక్షుడు వడుపు రామారావు, సర్పంచులు మసీముక్కుల మారుతీ ప్రసన్న, అనపర్తి వడ్డికాసులు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా సహకరించండి

మున్సిపల్ కమిషనర్ మురళీకృష్ణ



గుడివాడ టౌన్: పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా ప్రజలు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ వి.మురళీకృష్ణ కోరారు. శనివారం ఆయన కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ఎక్కడా పారిశుద్ధ్య సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని టెలీ కాన్ఫరెన్స్ ద్వారా ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారన్నారు. అవసరాన్ని బట్టి కొత్త కార్మికులను సైతం నియమించి పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలని కోరారన్నారు. చెత్త రోడ్లపై వెయ్యకుండా చెత్తను సేకరించే వ్యాన్‌కు ప్రజలు అందించాలని ఆయన కోరారు.

2న పింఛన్ల పంపిణీ..

రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ అర్హులైన ప్రతి ఒక్కరికీ రూ.3 వేలు పింఛన్ అందజేస్తున్నారని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. మున్సిపల్ కార్యాలయం ప్రాంగణంలో నూతన పింఛన్లు, అదనంగా మంజూరైన నగదు అందజేస్తామన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష రెండో విడత కార్యక్రమం జనవరి 3వ తేదీ నుంచి ప్రారంభిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ తెలిపారు.

ఏఎంసీ వైస్ చైర్మన్‌గా చినరాజు

కైకలూరు: కైకలూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా భుజబలపట్నం గ్రామానికి చెందిన ఉచ్చుల చినరాజు పేరు ఖరారయ్యింది. దీంతో కైకలూరులో ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు (డీఎన్నార్)ను ఆయన ఇంటి వద్ద కలిసి చినరాజు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా క్రిస్టియన్ మైనారిటీ సెల్ కమిటీ సెక్రటరీ సోమాల శ్యామ్‌సుందర్, జిల్లా పంచాయతీరాజ్ విభాగ కమిటీ జాయింట్ సెక్రటరీ గురజాల వేణు, గ్రామ ఆర్బీకే చైర్మన్ దాసరి శ్యామ్ బాబు, ఉపసర్పంచ్ జంగం మోషే, నాయకులు గుజ్జుల యాకోబు, కూరెళ్ల హనోకు, సదర్ల నాని బాబు, కోటి రెడ్డి, జంగం మధు పాల్గొన్నారు.

ఈవీఎంలపై అవగాహన

తోట్లవల్లూరు: ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం) వినియోగంపై ఓటర్లు అవగాహన కలిగి ఉండాలని డీటీ ధనలక్ష్మి సూచించారు. మండలంలోని యాకమూరు, కుమ్మమూరు, గరికపర్రు గ్రామాలలో ఈవీఎంల వినియోగంపై శనివారం అవగాహన కార్యక్రమాలు జరిగాయి. గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

ఘనంగా ఏఎన్నార్ కళాశాల ఫౌండర్స్ డే




వ్యవస్థాపకులకు నివాళులర్పిస్తున్న ప్రముఖులు

గుడివాడ టౌన్: స్థానిక అక్కినేని నాగేశ్వరరావు కళాశాల ఫౌండర్స్ డే సెలబ్రేషన్ శనివారం ఘనంగా నిర్వహించారు. కేంద్ర విజిలెన్స్ మాజీ కమిషనర్ కేవీ చౌదరి, పార్లమెంట్ మాజీ సభ్యుడు యలమంచిలి శివాజీ, రాజ్యసభ మాజీ సభ్యుడు యార్లగడ్డ లక్ష్మీప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. కళాశాల పూర్వ అధ్యక్షుడు పర్వతనేని నాగేశ్వరరావు విగ్రహావిష్కరణ చేశారు. తొలుత కళాశాల ఏర్పాటుకు కృషి చేసిన వ్యవస్థాపక కమిటీ సభ్యులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ 74 సంవత్సరాలుగా ఎందరికో ఉన్నత విద్యను అందించి దేశ విదేశాల్లో స్థిరపడేలా తీర్చిదిద్దిన ఘనత ఈ కళాశాలకు దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ పీజేఎస్ కుమార్, కరస్పాండెంట్ కేఎస్ అప్పారావు, వైస్ ప్రిన్సిపాల్ ఎం.శివనాథ్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ముగిసిన జాబ్ ట్రైనింగ్

మొవ్వ: స్థానిక క్షేత్రయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాల వృత్తి విద్యా విభాగం ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు ఆన్ జాబ్ ట్రైనింగ్ శనివారంతో ముగిసింది. ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం అకౌంటింగ్ అండ్ టాక్సేషన్ విభాగంలో 41 మంది విద్యార్థులు ఎంపీడీవో కార్యాలయంలో, కోపరేటివ్ సొసైటీ కార్యాలయంలో, ఆఫీస్ అసిస్టెంట్ షిప్ విభాగంలో 34 మంది విద్యార్థులు సబ్ ట్రెజరీ, ఐసీడీఎస్ కార్యాలయాల్లో శిక్షణ పొందారు. ఏ అండ్ టీ విభాగంలో 39 మంది మచిలీపట్నంలోని సుధాగోల్డ్ కవరింగ్ ఫ్యాక్టరీలో శిక్షణను పూర్తిచేసుకున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద శాస్త్రి తెలిపారు. ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ముగింపు కార్యక్రమంలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు కే రంగనాయకులు, బి.గౌరమ్మ, ఏ వాసు బాబు, ఎం. ఆనందరావు, సీహెచ్ ఆనంద్, ఆర్.విజయబేరి పాల్గొన్నారు.

వైభవంగా లక్ష్మీగణపతి హోమం



గుడివాడ టౌన్: స్థానిక మెయిన్ రోడ్‌లో వేంచేసియున్న శ్రీ విఘ్నేశ్వరస్వామి దేవస్థానంలో శనివారం శ్రీలక్ష్మీ గణపతి హోమం నిర్వహించారు. లోక కల్యాణార్థం ఈ హోమం నిర్వహిస్తున్నామని, 75 మంది పుణ్య దంపతులు ఈ పూజా కార్యక్రమంలో పాల్గొన్నట్లు ఆలయ ఈఓ వీడీడీ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక వర్గ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.